# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 432 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,గురువారం.07.08.2025 పేజీలు :6 వెల : రూ.4

**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**

# డాఫోడిల్స్ పాఠశాలలో సైబర్ నేరాలపై షీ టీమ్ అవగాహన సదస్సు

**నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి**

**విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలి**

**నర్సంపేట షీ టీమ్ ఎస్సై స్వాతి**

**విద్య తోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వాహించిన డాఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ కు ఎస్సై స్వాతి అభినందనలు**







నివాస్ న్యూస్ ప్రతినిధి

విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని మహిళల పై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని నర్సంపేట షీ టీమ్ ఎస్సైస్వాతిఅన్నారు. బుధువారం నర్సంపేట పట్టణ కేంద్రం లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలోనీ చెర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జయంతిని డాఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా షీ టీమ్ ఎస్సై స్వాతి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ జయంతి సందర్భంగా పాఠశాలలో సైబర్ నేరాలపై మోటివేషన్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా షీటీమ్ ఎస్సై స్వాతి మాట్లాడుతూ.. . సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని అన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచు కోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ కు తక్షణమే 100,లేదా 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. విద్యార్థులు మోబైల్ వినియోగాన్ని ఎంత తక్కువ వినియోగిస్తే అంత మంచిదన్నారు. చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని గమనించాలన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల కోసం పడుతున్న శ్రమను గుర్తించి, ఉన్నత లక్షంతో ముందుకు సాగాలనీ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు విద్య తోపాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వాహించిన పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ కు ఎస్సై స్వాతి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ లు షీ టీమ్ సిబ్బంది, పాఠశాల సెక్రటరీ సాయి కీర్తనరోహిత్ ,డీన్ఇందుమతి, ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట యోధుడు జయశంకర్ సీఎం రేవంత్ రెడ్డి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 06**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని సీఎం రేవంత్ రెడ్డి, అన్నారు. బుధవారం జయంతి సందర్భంగా ఆయన సేవలను సీఎం రేవంత్ రెడ్డి, స్మరించు కున్నారు తెలంగాణ జాతిపిత జయశంకర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటా రని తెలిపారు. స్వరాష్ట్ర కలల జెండాను భవిష్యత్తు ఏజెండాను ఆయన వదిలిపెట్టలేద న్నారు తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా బతికి కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన స్ఫూర్తి జయశంకర్ అని ఆయన అన్నారు. అయన తెలంగాణ పోరాట యోధుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ప్రజలు ఏ విధంగా నష్ట పోయారో ఎప్పటికప్పుడు గణాంకాల తో వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాల పాటు సజీవంగా ఉంచిన ఘనత జయశంకర్ దేనని సీఎం అన్నారు.

# ఢిల్లీ కోటపై గర్జించిన శివంగి సీతక్క

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**



ఎవరెంతో వారికంత అనే రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదంతో, అగ్రకుల రెడ్డి సామాజిక వర్గాల నుండి వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణగారిన వర్గాలకుతోడుగా బీసీ రిజర్వేషన్స్ ను ముందుకు తీసుకువెళ్తున్నందుకు ధన్యవాదాలు. బీజేపీ పార్టీ అక్కడ తెలంగాణ గల్లీలలో మెప్పు కోసం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లులకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. అదే బీజేపీ పార్టీ ఆ బీజేపీ ఎంపి లకు ఢిల్లీలో ఆ బిల్లులను ఆమోదింపజేసే బాధ్యత లేదా? వారు అసెంబ్లీలో మద్దతు ఇచ్చింది గల్లీ రాజకీయాల కోసం, బీసీ ఆత్మగౌరవం హక్కులు వారికొద్దు. ఓట్ల కోసం కులాల మధ్య, వర్గాల మధ్య విభజన చేయడమే తప్ప, సామాజిక న్యాయం కోసం ఎపుడు ఆ పార్టీ పని చేయదు. మోదీ పుట్టిన గుజరాత్ లో మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ లో కూడా ముస్లింలు బీసీ లుగా పరిగణింప బడుతున్నారు, ఈ విషయం కొత్త విషయం ఎం కాదు. ఏ ఒక్క ముస్లిం వర్గాన్ని కూడా కొత్తగా చేర్చింది లేదు, తీసేసింది లేదు. మోదీ నరనరాన బీసీ, అట్టడుగు వర్గాల వ్యతిరేక భావజాలం ఉంది. ఆయన పీఎంఓ లో బీసీ లకు అట్టాడుకు వర్గాలకు చెందిన అధికారులు లేరు. ఐఐటీ, ఐఐఎం లలో రిజర్వేషన్స్ కావాలి అంటే, క్వాలిటీ ఎడ్యుకేషన్ కి రిజర్వేషన్ పనికి రాదు అని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో బీసీలకి కులవృత్తులు మీద కూడా ఆధారపడే పరిస్థితి లేదు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాల్సిన అవసరం ఉంది. బీసీలను వ్యతిరేకించే బీజేపీ ని ఊర్లలోకి రాకుండా తరిమి కొట్టాలి. కేంద్రంలో బీజేపీ ఎంపీలు బీసీ బిల్లును పాస్ చేయాలి. బీజేపీకి బీసీ ఓట్లు కావాలి తప్ప వారి హక్కులు, ఆత్మగౌరవం పట్టవు. గల్లీలో బీజేపీ నేతలు ధర్నాలు చేయడం దేనికి. దమ్ముంటే డిల్లీలో బీజేపీ నేతలు దర్నాలు చేయాలి. ప్రజల మధ్య విభజన తెచ్చి పబ్బం గడుపుకోవడమే బీజేపీ పని. వారి బీసీలు, అట్టడుగు వర్గాల ప్రజలు అంటే గిట్టదు. సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకం. మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో, ప్రాతినిధ్యం వహిస్తున్న యూపీలో పేద ముస్లింలు బీసీలో ఉన్నారు. తరతరాలుగా వెనకబడ్డ ముస్లింలను బీసీలుగా పరిగణిస్తున్నాం తప్ప కొత్తగా ముస్లిం కులాలను బీసీల్లో చేర్చలేదు. మోడి పేరకే బీసీ..ఆయన డీఎన్ ఏలో బీసీ వ్యతిరేక భావజాలం ఉంది. రాహుల్ గాంధీ యుగ పురుషుడు..అందుకే బీసీలకు రిజర్వేషన్లు పెరగాలి అని పాదయాత్ర చేశారు. సాంకేతిక యుగంలో బీసీ కులవృత్తులకు ఉపాధి కరువయ్యింది. అందుకే జనాభా వెనకబాటు ప్రాతిపదికన బీసీలకు బీజేపీ రిజర్వేషన్లు పెంచాలి.లేకపోతే బీజేపీకి పుట్టగతులు ఉండవు.







# ముస్లిం లను బీసీ రిజర్వేషన్ లో కలప వద్దు కేంద్ర మంత్రి బండి సంజయ్

## మొలతాడు కట్టెటోడు, కట్టనోడు ఒక్కటెట్ల అవుతారు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల హిందూ బీసీ లు అన్ని విధాలుగా నష్టపోతారు. కాంగ్రెస్ పార్టీ ఎం.ఐ.ఎంతో కలిసి హిందూ బీసీ రిజర్వేషన్ మీద దెబ్బ తీసి రాజకీయ లబ్ధి పొందాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. బీసీ నినాదంబీజేపీ పార్టీ ది కాంగ్రెస్ పార్టీ కుట్రల ను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు

# తెలంగాణ సాధన కోసం జీవితాన్ని ధారపోసిన జయశంకర్ ఫోటోకి పూలమాలలు వేసిన నివాళులర్పించిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

తెలంగాణ సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్, ఉద్యమానికి తన పాట ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అందించిన సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ఆచార్య జయశంకర్ జయంతి,గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఢిల్లీలోని అధికారిక నివాసంలో ఆ మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు పెంచాలి మంత్రి సీతక్క

## కేంద్ర నిధుల కోతలతో గ్రామీణాభివృద్ధికి ఆటంకం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



ఆగస్టు ఆర్ 6 కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో సమావేశమైన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో మంగళ వారం నాడు సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ తో కలసి కేంద్ర మంత్రితో భేటీ అయి శాఖపరమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా, రాష్ట్రానికి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను పెంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత ఏడాది కేంద్రం 12 కోట్ల పని దినాలు మంజూరు చేసినప్పటికీ, ఈ సంవత్సరం కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేయడం గ్రామీణాభివృద్ధికి అడ్డంకిగా మారిందని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఉపాధిపై ఆంక్షలు లేకుండా నిధులను పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందచేశారు. సీతక్క విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం.


# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి 'జయశంకర్

తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని,ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ ప్రజల జీవితాలు బాగుపడతాయని,రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు.రాష్ట్ర సాధన కోసం కేవలం ఉద్యమమే కాకుండా రాజకీయ అండదండలు కూడా అవసరమని అందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీలతో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి,తెలంగాణ ప్రజల గుండెల్లో నిండిపోయిన మహోపాధ్యాయుడు డాక్టర్ జయశంకర్ సార్ అని తెలిపారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

# భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు...



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగష్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా శామీర్ పేట్ తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు....

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆదర్శాలను పూర్తిగా తీసుకోవాలి: హెచ్ఎం డాక్టర్ మీరా హుస్సేన్





నివాస్ న్యూస్ మణుగూరు

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కూనవరంలోని ప్రాథమికోన్నత పాఠశాల కూనవరం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం డాక్టర్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి వినడానికి కృషి చేశారని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆదర్శాలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొవాలన్నారు. ఆయన జీవితం పలువురికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఆచార్యునిగా ఎన్నో రీసెర్చ్ పేపర్స్ సమర్పించారన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రొఫెసర్ సార్ జీవిత చరిత్రపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సరిత,రఘు మోహన్ రావు,రేగ జయలక్ష్మి, అనిత మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

కొవ్వూరు : సారా రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్.లావణ్య తెలిపారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 240 గ్రామాల్లో సారా తయారీ, విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. వీటిలో ఎ కేటగిరిలో 30 గ్రామాలు సారా తయారు చేస్తున్నట్లు, 42 గ్రామాల్లో తయారీ గ్రామాలను బి కేటగిరి గాను, 168 గ్రామాల్లో నాటు సారా విక్రయాలను సి కేటగిరిగాను విభజించామన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందుకున్న టిడబ్ల్యూజేఏ జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్.






హైదరాబాద్ జిల్లా ఆగస్ట్ 6 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకట్ నాయక్ కృషితో తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాద్ నాంపల్లి మీడియా అకాడమీ భవన్ లో ట్రైబల్ జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా టిడబ్ల్యూజేఏ జర్నలిస్టుల్ లు లావుడియా రాజు నాయక్ బానోత్ భాస్కర్ నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్ ,భూక్య శ్రవణ్ కుమార్ ,భూక్య సిద్దు నాయక్ ,బాదావత్ ప్రవీణ్ కుమార్ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ మరియు వారి బృందం కృతజ్ఞతలు తెలిపారు...

# విద్యార్థులను కొట్టిన ఉపాధ్యాయుడిని తొలగించాలి జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కి మెమొరాండం

## డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు లకావత్ చిరంజీవి...




హన్మకొండ: ఆగస్టు 6 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

జనగామ జిల్లా శివాలోని పసరమండ్లలో ఉన్నటువంటి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు విచక్షణారహితంగా కొట్టిన కాంట్రాక్టు ఉపాధ్యాయుడు పై తక్షణమే చర్యలు తీసుకొని, పాఠశాల నుండి తొలగించాలని డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు లకావత్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులను కొట్టినా సిఆర్టీ తెలుగు ఉపాధ్యాయుడిని తొలగించాలని హన్మకొండలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో డీటీడీవోకి మెమోరాండం అందజేసినట్లు నాయకులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమ బాలుర పాఠశాలలో తొమ్మిదో తరగతి కి చెందిన విద్యార్థులకు ఇచ్చిన హోంవర్క్ పూర్తి చేయలేదని, విద్యార్థులకు రోజువారీ అందించే స్నాక్స్ ఇస్తాలేరని విద్యార్థులకు కొట్టడం వలన రాత్రికి రాత్రే ఎవరికి చెప్పకుండా ఆరుగురు విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయారని, తరగతి గదులలో కాంట్రాక్టు ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్టు కొడుతున్నారని ఇంచార్జి హెడ్మాస్టర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహించారని హెచ్చరించారు. విద్యార్థులు ఫిర్యాదు చేయగానే ఇన్చార్జి హెడ్మాస్టర్ స్పందించి ఉంటే ఇలాంటి పరిస్థితులు జరిగేది కాదని, కాంట్రాక్టు ఉపాధ్యాయుడికి వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. గతంలో కూడా విద్యార్థికి కొట్టడంతో ఇంటికి పారిపోవడం వలన విద్యార్థి భయంతో పాఠశాలకు రాకుండా చదువుకు దూరం అయ్యారని గుర్తు చేశారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థుల వీపుపై ఎర్రగా వాతలు తేలాయని, గాయాలు స్పష్టంగా కనిపించడంతో బయటికి చెపితే రేపు ఇంకా కోడతానాని విద్యార్థులకు భయభ్రాంతులకు గురి చేశారని ఆయన అన్నారు. దీంతో విద్యార్థులు ఇంటికి ఎవరికి చెప్పకుండా పారిపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుడు విద్యార్థులకు కొట్టిన విషయం తెలుసుకున్న ఐటిడిఏ అధికారి పాఠశాలకు చేరుకోగానే ఉపాధ్యాయుడిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని విద్యార్థులు రాసి ఇచ్చారని, ఉపాధ్యాయుడు పాఠశాలకు వస్తే మేము పాఠశాలకు రాకుండా ఇంటికి వేళ్లిపోతామని అధికారులకు విన్నవించుకున్నారు. అనంతరం విద్యార్థులను కొట్టిన దెబ్బలను అడిగి తెలుసుకొని ఉపాధ్యాయుడికి తొలగిస్తామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అదే విధంగా విద్యార్థులు పిర్యాదు చేయగానే స్పందించి ఉంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేదని అన్నారు. మరోకసారి ఇలాంటి ఘటనలు వేరే చోట పునరావృతం అయితే ఊరుకోమని అన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సానుకూలంగా స్పందిచారని అన్నారు. ఉపాధ్యాయుని తొలగించని పక్షంలో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు....

# తిరుపతి-బెంగళూరు హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం



తిరుపతి నివాస్ న్యూస్ ఆగస్టు 6

ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన ఢీకొట్టిన కారు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం తల్లీకొడుకుతో పాటు ఐదేళ్ల మనవడు మృతి మృతులు బెంగళూరు వాసులుగా గుర్తింపు

# ఘనంగా గద్దర్ వర్ధంతి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి : అంబేద్కర్ యువజన సంఘం మక్తల్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ వర్ధంతి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ...

గద్దరన్న తన పాటలతో అంటరానితనానికి, దోపిడీకి వ్యతిరేకంగా అగ్రకుల అగ్రవర్ణ పెత్తందారులు,భూస్వాములు గ్రామాలు వదిలేసి పారిపోయేలా కష్టజీవుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించి, యుద్ధభేరి మేమోగించిన ప్రజా యుద్ధ నౌక గద్దరన్న చిరస్మరణీయుడని కొనియాడినారు.

తెలంగాణ సిద్ధాంతకర్తగా,జాతిపితగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారు గో బ్యాక్ ఇడ్లీ సాంబార్ అనే నినాదంతో నీళ్లు,నిధులు నియామకాలలో ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతానికి చేస్తున్నటువంటి అన్యాయం పట్ల తెలంగాణ ప్రజలను మేల్కొల్పి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగం చేశారన్నారు. కానీ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా నేటి పాలకులు ఆంధ్ర పెత్తందారులకు కాంట్రాక్టులను కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా చుండూరు గగ్రామంలో అగ్రకులాల చేతుల్లో దళితుల ఊచకోతకు బలై నేటికి సరిగ్గా 34 సంవత్సరాలు ఐన సందర్భంగా దళిత మృత వీరులను స్మరించుకుంటూ ఆనాడు గద్దర్ దళిత పులులమ్మ కారం చెడు బుస్వాముల మీద కలబడి నిలబడి పోరు చేసిన అనే పాటతో కారంచేడు, చుండూరు దళితుల వీరత్వాన్ని, చైతన్యాన్ని అంటరాని వర్గాలకు,బలహీన వర్గాలకు అందించాడని, దాని కారణంగానే ఆనాడు దళితులకు రక్షణ కల్పిస్తూ వచ్చిన కఠినమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంను ఇపుడు కుట్రపూరితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాలా సులభంగా స్టేషన్ బెయిల్ ఇచ్చేలా నీరుగాడ్చిపడేస్తుందన్నారు.

తన పాట ఎప్పుడు ప్రజల పక్షమే అని అమ్మ తెలంగాణమా ఆకలికేకల గానమా,పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా అంటూ తెలంగాణ సమాజాన్ని ఉద్యమంలో భాగం చేసి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ను ఏర్పాటు చేసి నూతన ప్రజాస్వామిక తెలంగాణకై కృషి చేశారన్నారు.


ఈ క్రమంలో రౌడీ పాలకుల కిరాయి గుండాల తూటాలు గుండెలో దిగిన వెరవకుండా జీవిత చరమాంకం వరకు ప్రజల పక్షాన నిలబడిన నిక్కర్చైన నాయకుడు ప్రజా గాయకుడు గద్దరన్న అని కీర్తించారు.


అంతేకాకుండా లాల్-నిల్ నినాదంతో బహుజన రాజ్యాధికార కాంక్షను ఆశించారని అందుకు తగ్గట్టు ఆయన బాటలో పయనించాలన్నారు.

రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన అటవీ హక్కులను లెక్కచేయకుండా అక్కడున్న ఖనిజ సంపదను బహుళ జాతి కంపెనీలకు దోచి పెడుతున్నారని అందుకు అడ్డుపడుతున్న ఆదివాసీలను నక్సలైట్ల పేరుతో యదేచ్ఛగా చంపేస్తూన్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు బ్యాగరి వెంకటేష్, సలహాదారులు పోలప్ప, కార్యవర్గ సభ్యులు అంజయ్య, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మంద నరసింహ, జీర్గల్ నాగేష్,కేఎన్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, జిల్లా నాయకులు విజయ్ కుమార్, బి.ఎస్.పి అసెంబ్లీ ఇన్చార్జి పాలెం వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి చంద్రశేఖర్, ఉప్పర్ పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బాలా కిష్టయ్య, ఆర్టిపి నాయకులు గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలపల్లి నారాయణ, కర్రె మంజప్పా, జుట్ల అంజప్ప, బ్యాగరి సురేష్,అంబేద్కర్ యువజన సంఘం క్రియ శీలక సభ్యులు బ్యాగరి శ్రీహరి, గొల్లపల్లి నగేష్, కోరి రంజిత్, కర్రెమ్ మారుతి, శ్రీనివాస్, సురేష్,జగ్గలి రమేష్, సౌరం భాయ్ లింగప్ప, పుడమి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రవికుమార్, యూటీఎఫ్ మండల నాయకులు కట్టెం నాగేష్ టీచర్, కర్రెమ్ రాజు, జగ్గలి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని, ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయన ను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీరాణీ, ఎఓ రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు..





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- విద్యార్థులు మనసులోని భయాన్ని బిడియాన్ని వదిలి తమ ఆలోచనలను అందరి ముందు చెప్పినప్పుడే వారి శక్తి సామర్థ్యాలు సృజనాత్మకత మెరుగవుతుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు. మూడు చింతలపల్లి మండలంలోని జగ్గం గుడాలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటిస్తూ బోర్డుపై లెక్కలను బోధించారు గణితాన్ని అర్థం చేసుకొని ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముడ్చింతలపల్లి ఎమ్మార్వో ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి:డాక్టర్ దేవేందర్

### బొల్లోరిగూడెం ఎస్టి గర్ల్స్ హాస్టల్ లో వైద్య శిబిరం




**నివాస్ న్యూస్ పాల్వంచ**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉల్వనూరు వైద్యాధికారి ఆదేశాల మేరకు పాల్వంచలోని బొల్లోరి గూడెం ఎస్టి గర్ల్స్ హాస్టల్ లో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ఆరుగురు విద్యార్థులకు జలుబు దగ్గు ఎలర్జీకి సంబంధించిన వైద్య చికిత్సా చేశారు. అనుమానితులకు మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు సీజనల్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత శుభ్రతను కూడా పాటించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ రామిరెడ్డి,శంకర్,హెచ్ఎం లక్ష్మీ నాయక్,హాస్టల్ వార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

### ఫీడర్ నిర్వహణ కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది, పి ఎమ్ ఐ కింది ఫీడర్‌పై పనిచేస్తుంది.



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

1) యాద్గార్‌పల్లి సబ్‌స్టేషన్ నుండి 11 కె . వి తిమ్మాయిపల్లి ఫీడర్ ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు కవర్ చేయబడిన ప్రాంతాలు: తిమ్మైపల్లి గ్రామం, ఏ జి ఎల్ , నర్సంపల్లి, ధర్మారం గ్రామం, ఏ జి ఎల్ ధన్యవాదాలు – అభినందనలు. ఎస్.మురళీ కృష్ణ ఏ ఏ ఈ/ఆపరేషన్/కీసర ఎస్ ఈ/ఓ పి/హెచ్ బి జి, డి ఈ/ఓ పి/కె ఎస్ ఆర్, ఏ డి ఈ/ఓ పి/కె ఎస్ ఆర్ కి కాపీ సమర్పించబడింది....

## మీడియా అకాడమీ చైర్మన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందుకున్న టిడబ్ల్యూజేఏ జర్నలిస్ట్ లు.



**హైదరాబాద్ జిల్లా ఆగస్టు 6 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు భానోత్ వెంకట్ నాయక్ కృషితో తెలంగాణ మీడియా అకాడమీ హైదరాబాద్ నాంపల్లి మీడియా అకాడమీ భవన్ లో ట్రైబల్ జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా టిడబ్ల్యూజేఏ జర్నలిస్టుల్ లు లావుడియా రాజు నాయక్ బానోత్ భాస్కర్ నాయక్, గుగులోతు హుస్సేన్ నాయక్ ,భూక్య శ్రవణ్ కుమార్ ,భూక్య సిద్దు నాయక్ ,బాదావత్ ప్రవీణ్ కుమార్ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ తరగతులు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ మరియు వారి బృందం కృతజ్ఞతలు తెలిపారు....

## కొండెక్కిన పూల ధర

కడియం పెళ్లిల్లు, శుభముహూర్తాలు, శ్రావణ శుక్రవారం వ్రతాలు ఒకేసారి రావడంతో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్ అమ్మకం, కొనుగోలుదారులతో బుధవారం కిక్కిరిసిపోయింది. ప్రస్తుత సీజన్‌లో ఉభయగోదావరి జిల్లాల్లో పూల దిగుబడులు అంతగా లేకపోవడంతో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు చిత్తూరు జిల్లా నుంచి బంతి, చామంతి, గులాబీ వంటి రకాలను టన్నులు కొలది మార్కెట్‌కు దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే వివాహాది శుభకార్యాలకు కావలసిన డెకరేషన్ పువ్వులను బెంగళూరు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే శ్రావణ శుక్రవారంకు కావలసిన పూల కొనుగోలు నిమిత్తం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వ్యాపారులు వచ్చి పూలను కొనుగోలు చేసి తీసుకువెళుతున్నారు. ఆర్డర్లపై స్థానిక పూల వ్యాపారులు ఆర్‌టిసి బస్సులు ద్వారా ఎగుమతులు చేపట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలలో సాగయ్యే కనకాంబరం, లిల్లీ, మల్లి, జాజులు, గులాబీ వంటి పూల పంటలు దారుణంగా దిగుబడి తగ్గింది. అందువల్ల ప్రస్తుత సీజన్లో వాటి ధరలు మరింత అధికమయ్యాయి. బుధవారం కడియపులంక పూల మార్కెట్లో పూల ధరలు ఈ విధంగా ఉన్నాయి. చామంతి కేజీ రూ.400–450, వైట్ చామంతి రూ.460, ఎరుపు చామంతి రూ.400, నీలం చామంతి రూ.300,

## ప్రొఫెసర్ కె. జయశంకర్ వర్ధంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.....




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీలో జయంతి వేడుకలు తెలంగాణ ఉద్యమ పితామహుడు, ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రొ. జయశంకర్ చిత్రపటానికి కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కమిషనర్ శ్రీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ: “తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలు అమూల్యమైనవే. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మున్సిపాలిటీ పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నాం,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ శ్రీ సురేష్ రెడ్డి, రెవెన్యూ అధికారిగా బి. నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జయశంకర్ సేవలను వారు గుర్తు చేసుకుంటూ ఆయన చూపిన మార్గంలో కొనసాగే ప్రతిజ్ఞను తీసుకున్నారు....

## స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీ గా ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగే వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలు నాటాలి: హెచ్ ఎం, ఎల్.రామరావు





**నివాస్ న్యూస్ పాల్వంచ**

భావితరాలకు స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం లభించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ప్రధానోపాధ్యాయులు లోడి గా రామారావు అన్నారు.స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు,ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు,వర్షాలు పడేందుకు,విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది స్వరూప రాణి, సతీష్ కుమార్, బాలు నాయక్, సుక్య, శశిజ్ఞత ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డిపల్లిలో ఘనంగా ప్రొఫెసర్. జయశంకర్ 77 వ జయంతి వేడుకలు



నివాస్. న్యూస్.ప్రతినిధి.నర్వ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 77 వ జయంతినీ గ్రామంలో అఖిల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా జరపడం జరిగింది. పార్టీలకతీతంగా అధికారంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల లీడర్లు ఎంపీ నిధుల నుంచి గాని ఎమ్మెల్యే నిధుల అనగా కేంద్ర మరియూ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను,పథకాలను గ్రామానికి గ్రామ అభివృద్ధికి పాటుపడే విధంగా పార్టీలకతీతంగా నడిపిస్తామని ఈరోజు నాగిరెడ్డిపల్లి గ్రామం గుడి దగ్గర ప్రజలందరి ముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదినం సందర్భంగ వాగ్దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పెద్దలు యువకులూ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## జిల్లా పరిషత్ నాగారం ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లా పరిషత్ నాగారం ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమం: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును స్వప్నించిన మహోన్నత వ్యక్తి. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుకు కూడా కృషి చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో విశేషంగా కృషి చేసి, మలిదశలో పథక రచనలో మరింత ప్రయత్నం చేసినారు. కానీ తెలంగాణ సాధన చూడకుండానే మరణించడం బాధాకరంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సి రాములు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేశారు.సాంఘీక, తెలుగు ఉపాధ్యాయులు పద్మ, వందన, గాయత్రీ, సుప్రజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్ కుమార్, రఘు, సుమతి ఏ.సంధ్యా రాణి, బి. సంధ్యా రాణి, పాండురంగారెడ్డి, సరిత, కమల,వరమ్మ, అర్చన,రమా సత్యశ్రీ, సంజయ్ రాణి, విద్యా వాలంటీర్లు స్వప్న, శ్రీవిద్య,, పావని పాల్గొన్నారు....

## సిసలైన తెలంగాణ సాధకులు జయశంకర్ , గద్దర్


### జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళి...




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 సిసలైన తెలంగాణ సాధకులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా గాయకుడు గద్దర్ అని మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో..జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల సాధనలో ఉన్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి . ఫోన్ లో సందేశం వివరిస్తూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎనలేనిదని, ఆయనను తెలంగాణ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ తన పాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారని, అయన అంతిమ యాత్ర లో గద్దర్ పాద స్పర్శ తనకు ఎనలేని అనుభూతి కలిగించిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఇతర కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎనలేనిదని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో జయశంకర్ సార్ ప్రత్యక్షంగా పాల్గొని, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను బలంగా చాటారని అన్నారు. మలిదశ ఉద్యమంలో సైతం ప్రొఫెసర్ జయశంకర్... అన్ని వర్గాలను కలుపుకొని ఏకం చేసి పార్టీలకతీతంగా అందరిని ఏకతాటిపైకి తెచ్చి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారని, వారి కృషి కారణంగానే సోనియా గాంధీ సైతం ఆంధ్రలో పార్టీకి ఇబ్బంది అయినా కూడా... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ న్యాయమైనదని భావించి.. అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేశారని అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ ఆది నుంచి తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న వివక్షత పై పాటల రూపంలో కాలికి గజ్జెలు కట్టి, ప్రజలను చైతన్యపరిచారని, తెలంగాణ రాష్ట్ర సాధనకు అనుకూలంగా గద్దర్ పాత్ర సైతం ఎనలేనిదని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వెన్నంటే నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ తో పాటు, కోదండరాం లాంటి వ్యక్తులను సైతం వాడుకుని వదిలేసిన చరిత్ర కెసిఆర్ దని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్ ను సైతం..సీఎం గా ఉన్న సమయంలో కేసీఆర్ కనీసం అపాయింట్ మెంట్ ఇవ్వకుండా గేటు బయట నిలబెట్టి అవమానించిన చరిత్ర కేసీఆర్ దని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ కు సముచిత స్థాయి, కోదండరాంకు ఎమ్మెల్సీ పదవీ, ప్రజా గాయకుడు గద్దర్ కు ప్రభుత్వ లాంఛనాలతో అంతమ యాత్రలో వీడ్కోలు పలికి అయనకు సముచిత గౌరవాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, గొల్లపల్లి నారాయణ, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కల్లూరి గోవర్ధన్ ,టీవీ9 వెంకటేష్, బోయ నరసింహ, రంజిత్ రెడ్డి, ఫయాజ్, శాలం, మహేష్, శంషొద్దీన్, అబ్దుల్ రెహమాన్, నీలాగౌడ్, మహమ్మద్ అఫ్రోజ్, కర్రెమ్ అంజప్ప , వెంకట్ రాములు, జుట్ల అంజప్ప, మొగులప్ప, సురేష్, మీస్కిన్ నాగరాజ్, రఫ్, అశోక్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం -ఘట్‌కేసర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న నేతాజీ నగర్ కాలనీలో జరుగుతున్న భారీ అక్రమ షెడ్డు నిర్మాణంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగష్టు, 06నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం – ఘట్‌కేసర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న నేతాజీ నగర్ కాలనీలో జరుగుతున్న భారీ అక్రమ షెడ్డు నిర్మాణంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌ఎండీఏ నుండి గ్రౌండ్ ఫ్లోర్, ఒక అప్పర్ ఫ్లోర్ నిర్మాణానికి మాత్రమే అనుమతులు తీసుకుని, దానికి విరుద్ధంగా భారీ షెడ్డు నిర్మిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులను సంప్రదించగా, వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. సదరు వ్యక్తికి హెచ్‌ఎండీఏ నుండి అనుమతి ఉందని, వారు నిర్మించుకోవచ్చని అధికారులు చెప్పడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతులు తీసుకున్నప్పటికీ, స్థానిక మున్సిపల్ సిబ్బంది వాటిని పరిశీలించే అధికారం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

నిబంధనల ఉల్లంఘనపై చర్యలు ఏవి?

స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే, “మాకు ఎలాంటి సంబంధం లేదు. వారు హెచ్‌ఎండీఏ నుండి పర్మిషన్ తీసుకున్నారు కాబట్టి వారికి నిర్మించే అధికారం ఉన్నది” అంటూ నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని తెలిపారు. హెచ్ఎండీఏ అనుమతులు తీసుకున్న ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని టౌన్ ప్లానింగ్ అధికారులు చూడాల్సిన బాధ్యత లేదా అని స్థానికులు నిలదీస్తున్నారు. అక్రమ కట్టడాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు...

## రాహుల్ ప్రధాని అయ్యాక బీసీ రిజర్వేషన్లు రేవంత్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**



మోదీ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదించకపోతే.. వచ్చే ఎన్నికల్లో దించేస్తామని.. రాహుల్ ప్రధాని పదవి చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నాలో ప్రసంగించారు. మోదీ 75 ఏళ్లకు రిటైర్మెంట్ తీసుకోవాలన్నారు. హైదరాబాద్ లో ధర్నా చేస్తే అది .. రాష్ట్ర స్థాయిలోనే ఉంటుందని కానీ ఢిల్లీ స్థాయిలో ధర్నా చేయడం వల్ల దేశం మొత్తం చర్చించుకుంటోందని తెలిపారు. ఈ ప్రసంగంపై మోదీపై రేవంత్ విరుచుకుపడ్డారు. బీసీ బిల్లును ఆపేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు గుజరాత్‌లో భూములు, ఆస్తులు అడగడం లేదు. బలహీన వర్గాలకు అన్యాయంమోడి చేస్తున్నారు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ బీసీల అవసరంలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఎందుకు ధర్నాకు రాలేదో చెప్పాలన్నారు. 2029 ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్ చేయలేని పనిని రాహుల్ గాంధీ చేసి చూపిస్తారని ధీమా వ్యక్తం చేసారు. మోడిని గద్దె నుండి దింపుతాం. ఇదే జంతర్ మంతర్ వేదికగా మా శపథం చేస్తున్నామన్నారు. 2029 ఎన్నికలో బిజెపికి 150 కంటే ఒక్క సీటు ఎక్కువగా రావని సవాల్ చేశారు. అలాగే కేటీఆర్ పైనా మండిపడ్డారు. తమ ధర్నాను కేటీఆర్ డ్రామా అన్నారని.. అసలు డ్రామా కేసీఆర్ కుటుంబంలోనే నడుస్తోందన్నారు. కేటీఆర్ పేరే డ్రామారావని మండిపడ్డారు. బీసీల ఓట్లు అక్కర్లేదు కాబట్టే అలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలంతా పాల్గొన్నారు. విజయశాంతి కూడా వచ్చి బీజేపీపై విమర్శలు చేశారు. ఇతర ఇండీ కూటమి మిత్రపక్షాలు కూడా వచ్చి మద్దతు పలికాయి. అయితే రాహుల్ గాంధీ వస్తారని అనుకున్నా.. ఆయన రాలేదు. మద్దతుగా ఓ ట్వీట్ పెట్టారు.

# ఢిల్లీలో జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి వేడుకలు..

**ఘన నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఢిల్లీ తుగ్లక్ రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో ఆ మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు జయవీర్ రెడ్డి, మనోహర్ రెడ్డి,రాజేష్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎంఎల్సీ మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ముఖ్యనేతలతో కలిసి నీలం మధు ముదిరాజ్ పాల్గొన్నారు, ఆ మహనీయులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# జనహితమై వేస్తున్న అడుగులివి. సకల జనపథమై సాగుతున్న పయనమిది

**ప్రజల మోహాల్లో కనిపిస్తున్న ఈ నవ్వులు ప్రజా పాలనతీరుకు సాక్ష్యాలు జై అంటూ వినిపిస్తున్న ఈ నినాదాలు. జనం ఇస్తున్న ఆశీర్వాదాలు.**
**జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వినమ్ర నివాళులు**




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6
(పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళాశిశుసంక్షేమ శాఖ మంత్రి)

# జిల్లాల పేరు మార్పు నెల రోజుల్లో పూర్తి కావాలి సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని మంత్రులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మహాధర్నాలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశార ఎన్నికల కంటే రిజర్వేషన్లు ముఖ్యం అని అన్నారు.




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

తమిళనాడులో 8 సార్లు స్థానిక ఎన్నికలు జరగలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి మొనగాడని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చారనిలి చెప్పారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో బిల్లు కూడా పెట్టారని, రాహుల్ గాంధీ ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన చేసి చూపించారని చెబుతున్నారన్నారు. మోడీకి బీసీల బాధ తెలియాలని, 50 శాతం సీలింగ్ తీసివేయాలని అన్నారు. కిషన్ రెడ్డి చోటా మోటా లీడర్ అంటూ ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జీవితంలో పనిచేసి గెలవలేదని విమర్శించారు. ఎప్పుడూ దేవుళ్ల అని అంటారు, చేతకాని దద్దమ్మలు దేవుడి పేరిట రాజకీయం చేస్తున్నారని అన్నారు. ముస్లింలను పక్కన పెడితేనే మద్దతు ఇస్తామంటున్నారని మండిపడ్డారు. బీసీ పేరుతో బండి సంజయ్ ఓట్లు దన్నుకున్నారని విమర్శించారు. బీసీలకు మద్దతుగా అన్ని కులాల నేతలు వచ్చారని, రాహుల్ గాంధీలా రేవంత్ చరిత్ర పుటల్లోకి ఎక్కుతారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుంది.. రిజర్వేషన్లకు ఆమెదం తెలుపుతుందని చెప్పారు. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు మహాధర్నాకు వచ్చాయనిలి చెప్పారు.

# విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్స్ అని రాసిన మీడియా చానల్స్ అవి రిమూవ్ చేయాలి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

నేను చేసింది గేమింగ్ యాప్‌కి ఎండోర్స్ మెంట్ గేమింగ్ యాప్స్‌కి, బెట్టింగ్ యాప్స్‌కి అసలు సంబంధం లేదు గేమింగ్ యాప్స్ అనేవి లీగల్.. నేను A23 అనే యాప్ గేమింగ్ యాప్ అని క్లారిటీ ఇచ్చాను ఈ గేమింగ్ యాప్స్ ఇండియా క్రికెట్ టీంకి, ఇండియా విమెన్స్ క్రికెట్ టీంకి, ఇండియా ఒలంపిక్ టీంకి, ఐపీఎల్, కబడ్డీ టీంలకు స్పాన్సర్ చేస్తాయి నా బ్యాంక్ లావాదేవీలు అన్ని కూడా ఈడీ కి సమర్పించాను నేను లీగల్‌గా ఉన్న గేమింగ్ యాప్స్‌ను మాత్రమే నేను ప్రమోట్ చేశాను – హీరో విజయ్ దేవరకొండ

# నేడు ఏపీ కేబినెట్ సమావేశం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చర్చ, ఆమోదం. కొత్త రేషన్ కార్డుల జారీకి ఆమోదం తెలపనున్న కేబినెట్. ఫ్రీహోల్డ్ భూముల్లో జరిగిన అక్రమాలపై సబ్ కమిటీ నివేదికపైచర్చ.రాజధానిలోపలు సంస్థలకుభూ కేటాయింపులపైనా చర్చ. కేబినెట్ భేటీ తర్వాత తాజాపరిణామాలపై మంత్రులతో సీఎంచంద్రబాబు భేటీ.

# విజయవాడ నోవాటెల్ హోటల్‌లో "సోలార్, విండ్ ఎనర్జి టాలెంట్ హబ్ గా ఆంధ్రప్రదేశ్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

అనే అంశంపై ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్ కు మంత్రి నారా లోకేష్, హాజరయ్యారు. విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సీబీజీ ప్రాజెక్టుల ద్వారా గ్రీన్ ఎనర్జీకి ప్రోత్సాహం ఇస్తామని, తద్వారా యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపిఎస్ఎస్ డిసి ఛైర్మెన్ బూరుగుపల్లి శేషారావు, NREDCAP వైస్ చైర్మన్ కమలాకర్‌బాబు,స్వనీతి ఇనీషియేటివ్ సీఈఓ రీత్వికా భట్టాచార్య పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ హామీలు... ప్రచారపు పదాలేనా..?

**నిరుద్యోగులకు ఉద్యోగాలెక్కడా...?**
**ప్రజలు ఇంకా ఎన్ని సార్లు మోసపోవాలి..?**
**హస్తం ఇచ్చిన మాటలు నిలవలేదా..?**
**చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు**

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 6:

ప్రజల పాలన పేరిట వచ్చిన కాంగ్రెస్... ఇప్పుడు ప్రజలనే మోసం చేస్తోందా అనే ప్రశ్న విస్తృతంగా చర్చకు దారితీస్తోంది.

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుంచు కుమార్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన వ్యాఖ్యలు ఈ విధంగా ఉన్నాయి:

"ప్రజల విశ్వాసాన్ని దగా చేస్తున్న కాంగ్రెస్... మేనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయడం దూరంగా, కనీసం స్పందన కూడా ఇవ్వడం లేదు. నిరుద్యోగుల కోసం అన్నీ చేస్తామని చెప్పిన పార్టీ, అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ!" ?

చుంచు కుమార్ కీలక ప్రశ్నలు:

"ఉద్యోగాల హామీ ఏమైంది?"

లక్షల ఉద్యోగాల వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడాన్ని ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి?

"నిరుద్యోగ భృతి – వట్టి మాటలే నా ?"

యువత ఆశలు సైతం భగ్గుమని మండిపోతున్నాయి. పాఠశాలల తర్వాత ప్రభుత్వమే గారంటీ అంటూ నమ్మిన నిరుద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారు.

"వికలాంగుల పింఛన్ – గాలిలో మాటలేనా?"

పింఛన్లు నిలిపివేయబడ్డాయనే ఆరోపణలు – దివ్యాంగుల జీవితాలను మరింత కష్టాల్లోకి నెట్టేస్తున్నాయంటున్నారు మానవ హక్కుల కార్యకర్తలు.

"కానిస్టేబుల్ పరీక్షలపై ప్రభుత్వ స్పందన ఎందుకు లేదు?"

ప్రశ్నపత్రాల్లో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నా – బాధిత అభ్యర్థులకు న్యాయం జరగలేదు.

ప్రజలకు చంకదంచే హెచ్చరిక:

"ఇంకెన్ని మోసాలు, ఇంకెన్ని వంచనలు?"

ప్రతి ఎన్నికల ముందు మాటలు... తరువాత మౌనం. ఇదే ధోరణి కొనసాగితే ప్రజాస్వామ్యమే నిర్వీర్యమవుతుంది.



ఇది ప్రశ్నించాల్సిన సమయం, ఉద్యమించాల్సిన సమయంలోకి చేరుకున్నామన్న హితవు ప్రజా ధర్మ పార్టీకి చెందిన చుంచు కుమార్ గారి నుంచి వచ్చింది.

సమాజాన్ని మేల్కొలిపే పిలుపు:

"ప్రశ్నించండి... మౌనంగా ఉంటే మీ భవిష్యత్తే మసకబారుతుంది. న్యాయం కోసం ఇప్పుడు గళమెత్తకపోతే, రేపటికి మిగిలేది పశ్చాత్తాపమే!" ?

చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా ధర్మ పార్టీ

సంపూర్ణ ప్రజలే గళమెత్తాలి!

ఈ ప్రభుత్వం యధేచ్ఛగా ప్రజలను మోసం చేస్తుంటే... మౌనంగా ఉండకండి. విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగ యువత – మీరు మౌనంగా ఉంటే మరెవరు గళమెత్తాలి?

ఇది మాటల పాలన కాదు – జవాబుదారితన పాలన కావాలి.

ఇది రాజకీయ ప్రయోజనాల కోసం హామీలు ఇచ్చే యుగం కాదు – ప్రజల సమస్యల పైనే ప్రభుత్వ వ్యవస్థ నడిచే యుగం కావాలి. ప్రజల గళమే ప్రజాస్వామ్య శక్తి – వినిపించండి!

# లోక్‌సభలో సింగరేణి ఉద్యోగాలపై గళమెత్తిన కడియం కావ్య

## వరంగల్ యువతకు న్యాయం చేయాలి

న్యూఢిల్లీ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 6:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) కార్యకలాపాలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో కీలక అంశాలను లేవనెత్తారు. వరంగల్ ప్రాంతంలో కంపెనీ ద్వారా అందిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాల పరిస్థితి, అలాగే భవిష్యత్తులో విస్తరణ కార్యాచరణపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు స్పందిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గారు సమాధానం ఇచ్చారు. ఆయన వివరించగా, 2020 నుంచి 2025 మధ్యకాలంలో వరంగల్ జిల్లాలో సింగరేణి ద్వారా మొత్తం 1,136 మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించారని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ "స్థానికులకు ఉపాధి కల్పనలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, ఎస్సీ అభ్యర్థులకు మరింత న్యాయం జరగాలి. నియామకాల్లో పూర్తి పారదర్శకత ఉండాలి," అని స్పష్టం చేశారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరిగితే యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, జిల్లా అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటు అందుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే సింగరేణి విస్తరణ



చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కావ్య గారు డిమాండ్ చేశారు.

# 'ఆంధ్రా ఈజ్ బ్యాక్' అనే విధంగా సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయాలి

**పెట్టుబడుల ఆకర్షణ కోసం దేశ, విదేశాల్లో రోడ్ షోలు!**
**విశాఖలో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై మంత్రి వర్గ ఉపసంఘం తొలి సమీక్ష**
**సదస్సుకు విశాఖ ఏయూ గ్రౌండ్స్ ను ఖరారు చేసిన మంత్రివర్గ ఉపసంఘం**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

ఉండవల్లిః 'ఆంధ్రా ఈజ్ బ్యాక్' అనే విధంగా ఈ ఏడాది నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐఐ(కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్) 30వ భాగస్వామ్య సదస్సు విజయవంతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 ను సమన్వయం చేసేందుకు ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో ఉండవల్లి నివాసంలో తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణ కోసం చేపట్టనున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'ఆంధ్రా ఈజ్ బ్యాక్' అనే విధంగా సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహించాలి. ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడులు ఆకర్షించే విధంగా సదస్సును విజయవంతం చేయాలి. తద్వారా ఏపీలో ఉపాధి, ఆర్థిక రంగ వృద్ధి జరుగుతుంది. ఒక్కో దేశానికి సంబంధించిన ఒక్కో థీమ్ ను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ఆకర్షణ కోసం దేశ, విదేశాల్లో రోడ్ షోలు నిర్వహించి..




పారిశ్రామికవేత్తలకు ఏపీని కేంద్రంగా చేయాలని మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. సదస్సుకు విశాఖ ఏయూ గ్రౌండ్స్ ను మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఖరారు చేశారు. 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్: నేవిగేటింగ్ ది న్యూ జియో- ఎకనమిక్ ఆర్డర్' థీమ్ తో ఈ సదస్సును సీఐఐ భాగస్వామ్యంతో నిర్వహించనున్నారు. ప్రతి 15 రోజులకోసారి మంత్రివర్గ ఉపసంఘం సమావేశం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమీక్షలో మంత్రులు టీజీ భరత్, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్ తో పాటు సీఎస్ కె.విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బోర్డర్‌లో హై టెన్షన్ పాక్-భారత్ మధ్య మళ్లీ కాల్పులు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

భారత్–పాక్ బోర్డర్‌లో హై టెన్షన్ నెలకొంది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించింది. దాదాపుగా 10 నుంచి 15 నిమిషాల పాటు కాల్పులు జరిపిందని తెలుస్తోంది. దీనికి ప్రతిస్పందనగా భారత సైన్యం కూడా ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం ఎలాంటి కాల్పులు జరగడం లేదు. అయితే ఉగ్రవాదులు మళ్లీ ఎంటర్ కావడానికి ప్రయత్నించే అవకాశం ఉందని సమాచారం అందినట్లు తెలుస్తోంది. దీంతో ఎల్‌ఓసి వెంబడి హై అలర్ట్ ప్రకటించారు.

# కొత్త రూపంలో అంబులెన్సులు




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

త్వరలోనే సాధారణ తెలుపు రంగుతో పాటు ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు రంగులతో, రిఫ్లెక్టివ్ టేపులతో కూడిన అంబులెన్సు రయ్ రయ్మని దూసుకుపోనున్నాయి. వైకాపా సర్కార్ వేసిన నీలం రంగును తొలగించి, అత్యాధునిక సాంకేతిక పరికరాలు అమర్చిన సరికొత్త అంబులెన్సును వీలైనంత త్వరలో కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలోని కుశలవ కోచ్లో ఈ పనులు వేగంగా జరుగుతున్నాయి. సంజీవని పేరుతో తీసుకొస్తున్న 104 వాహనంపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఫొటోలను ముద్రిస్తున్నారు.


# భక్తులకు విజ్ఞప్తి ఏమనగా



**కళ్యాణదుర్గం నివాస్ న్యూస్ ఆగస్ట్ 6**

స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర శ్రావణ బహుళ ద్వాదశి అనగా 15-8-2024 శుక్రవారం రోజున అనంతపూర్ రోడ్డు కళ్యాణదుర్గంలో వెలిసినటువంటి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 9-30 నిముషాలకు కుబేర లక్ష్మి వ్రతం నిర్వహించ బడును కావున భక్తులందరూ కుబేర లక్ష్మి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి అన్న ప్రసాదం స్వీకరించవలసిందిగా కోరడమైనది ఎవరైనా కుబేర లక్ష్మి వ్రతంలో కూర్చోదలచిన వారు ఉంటే దేవాలయం లో వున్న మేనేజర్ని దేవాలయ అర్చకుల్ని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది అలాగే ఏడు శనివారాల వ్రతాలలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది అన్నదానానికి ధన రూపేనా కానీ ధాన్య రూపేనా కానీ భక్తులు సహకరించవలసిందిగాలి కోరడమైనది

# భారత్‌పై మరో 25 శాతం టారిఫ్‌లు విధించిన ట్రంప్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 26**

భారత్‌పై మొత్తం 50 శాతం టారిఫ్‌లు విధించిన ట్రంప్ 50 శాతం టారిఫ్‌లు విధిస్తూ ట్రంప్ సంతకం

# గేట్ - 2026 ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

గేట్ 2026 ఎగ్జామ్ షెడ్యూల్ వచ్చేసింది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గెట్ 2026) పరీక్షకు అధికారిక నోటిఫికేషన్ రిలీజ్ కాకపోయినప్పటికీ తేదీలు వెల్లడయ్యాయి. ఈ పరీక్షకు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 25వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఐఐటీ గువాహటి ప్రకటించింది. ఈ వివరాలను కొత్తగా డిజైన్ చేసిన గేట్ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 6 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించారు. అప్లికేషన్ కోసం ఒక్కో టెస్ట్ పేపర్‌కు మహిళలు/ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులైతే.. రూ. 1,000, ఇతర కేటగిరీలు, విదేశీ విద్యార్థులు రూ. 2000 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రిఫండ్ చేయరు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7, 8, 14, 15 తేదీల్లో (శని, ఆదివారాల్లో) దేశ వ్యాప్తంగా పలు నగరాల్లో గేట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష మూడు గంటల పాటు జరగనుంది. ఫలితాలు మార్చి 19న విడుదల చేస్తారు. దేశంలోని ఐఐటీలతో పాటు పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు గాను ఈ పరీక్ష నిర్వహిస్తారు. గేట్ స్కోర్‌ను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు సైతం పరిగణనలోకి తీసుకుంటారు. ఐఐటీలు గేట్ స్కోర్‌తో నేరుగా పీహెచ్‌డీలో కూడా ప్రవేశాలు కల్పిస్తున్నాయి. ఇప్పుడు బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులూ ఈ పరీక్ష రాసేందుకు అర్హులే. పూర్తి వివరాలు gate2026.iitg.ac.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.


# ఎం.జీ.ఎం. హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నులిపురుగుల నివారణ పై మీటింగ్ నిర్వహించిన డాక్టర్.మేరుగు.యశస్విని



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 6**

ఎం.జి.ఎం. హాస్పిటల్ ,(పీ.పీ. యూనిట్) అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ యశస్విని వారి ఆధ్వర్యంలో ఎంజీఎం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో నులి పురుగుల నివారణ పై ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లకు ఏఎన్ఎంలకు మరియు ఆశ కార్యకర్తలకు మీటింగ్ నిర్వహించి శిక్షణ ఇచ్చిన ఎంజీఎం పిపి యూనిట్ వైద్యాధికారిని డాక్టర్ మేరుగు.యశస్విని. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము 11 ఆగస్టు 2025 మరియు మా అప్ డే 18 ఆగస్టు 2025 న నిర్వహించనున్నట్లు తెలిపినారు .దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం జరిగినది. పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు, తద్వారా ఆల్బెండజోల్ 400 ఎం.జి. మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపినారు.. ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, 2 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల పిల్లలకు పూర్తి టాబ్లెట్ చూర్ణం చేసి ఇవ్వాలి. 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరినారు. పిల్లలలో నులి పురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ప్రజలలో అవగాహన కల్పించారు జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్.మెరుగు.యశస్విని కోరినారు.. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ ఛాయాదేవి, పద్మావతి, ఎం.జీ.ఎం. హాస్పిటల్ పి.పి యూనిట్ సూపర్వైజర్ నర్మద, ఏ.ఎన్.ఎం.లు ప్రేమలత, లక్ష్మీబాయి , సులోచన, కోమల మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం సాధించి పెట్టిన మహోన్నతులలో ప్రముఖులు, కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషణ్, చిన్నమ్మ సుష్మా స్వరాజ్ కి వారి వర్ధంతి సందర్భంగా మా ఘన నివాళులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మీ పోరాటం మరువం, తెలంగాణ ప్రజల గుండెల్లో మీ స్థానం పదిలం, తెలంగాణ చరిత్రలో మీ పాత్ర అమరం.

# వెంకటాపురం వాజేడు మార్గం బంద్ ప్రశాంతం

## రోడ్లకు నిధులు మంజూరు చేయాలంటూ సీపీఎం ఆందోళన







నివాస్ న్యూస్, ములుగు నూ గూరు వెంకటాపురం ఆగస్టు 6: వెంకటాపురం మండలంలోని రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించబడింది. వాజేడు, వెంకటాపురం, చెర్ల భద్రాచలం మార్గాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, వెంటనే చర్యలు తీసుకుని రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ బంద్‌లో సీపీఎం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. వారి పిలుపుకు మండల ప్రజలు విస్తృతంగా స్పందించారు. చిరు వ్యాపారుల నుంచి సామాన్య ప్రజల వరకు అందరూ స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు ప్రకటించారు.

బంద్‌లో పాల్గొన్న ప్రముఖ నాయకులు:

బి. సాంబశివరావు – జిల్లా కార్యదర్శి

జ్ఞానం వాసు – మండల కార్యదర్శి

వంక రాములు – మాజీ జెడ్పిటిసి

కుమ్మరి శీను – జిల్లా కార్యవర్గ సభ్యుడు

చిట్టెం ఆదినారాయణ – రైతు సంఘ అధ్యక్షుడు

కట్ల చారి – జిల్లా కమిటీ సభ్యుడు

కొప్పుల రఘుపతి – వాజేడు జిల్లా కార్యదర్శి

మండలానికి చెందిన సీపీఎం కార్యకర్తలు కూడా పెద్దఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. రోడ్ల సమస్యను ప్రభుత్వం పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రజల గోడులు ప్రభుత్వానికి వినిపించేందుకు సీపీఎం చేపట్టిన ఈ బంద్ కార్యాచరణ సామాన్యుల మద్దతుతో ప్రభావవంతంగా కొనసాగింది. రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం స్పందించాలన్నది అందరి ఆకాంక్షగా మారింది.

# 20వ ఇన్స్టాల్ మెంట్ మీకు పీఎం కిసాన్ సాయం ఇంకా రాలేదా? వెంటనే ఈ నంబర్ కి కాల్ చేయండి

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

20వ ఇన్స్టాల్మెంట్ దేశంలోని 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పెట్టుబడి సాయం కింద రూ.2 వేలు జమ చేసింది కేంద్రం. ఆగస్టు 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి పర్యటనలో భాగంగా పీఎం కిసాన్ 20వ విడత నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా రైతుల అకౌంట్లలో రూ.2 వేల చొప్పున జమ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ఖాతాల్లో మొత్తంగా రూ.20,500 కోట్లు జమ చేశారు. అర్హులైన రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ కాగానే వారి వారి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు అలర్ట్ వస్తుంది. బ్యాంకు నుంచే కాకుండా కేంద్ర వ్యవసాయ శాఖ సైతం పీఎం కిసాన్ నిధుల విడుదలపై సందేశాలు పంపుతుంటుంది. అయితే, 20వ విడత నిధులు చాలా మంది అర్హులైన రైతులకు అందలేదని సమాచారం. మరి మీకు కూడా ఇంకా రూ.2000 జమ కాకుంటే ఏం చేయాలో తెలుసుకుందాం. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద పెట్టుబడి సాయం అందుకోవాలంటే రైతులు బ్యాంకు ఖాతాతో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ లింక్ చేయాలి. ఇ-కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇలా చేసిన రైతులకే 20వ విడత నిధులు అందిస్తామని కేంద్ర వ్యవసాయ శాఖ చాలా కాలంగా చెబుతూనే ఉంది. ఇప్పటికీ కొంతమంది రైతులు కేవైసీ పూర్తి చేయనట్లు తెలుస్తోంది. వారందరికీ ఆగిపోనున్నాయి. వారు ఇ-కేవైసీ పూర్తి చేసిన తర్వాతే నిధులను విడుదల చేయనున్నారు. అయితే, మీకు కేవైసీ పూర్తి చేసినా మీకు నిధులు జమ కాకపోతే కంగారు పడాల్సిన పని లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు అర్హులైన వారికి రావడంలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ హెల్ప్‌లైన్ నంబర్ అందుబాటులోకి తీసుకొచ్చింది. మీరు




వెంటనే ఈ టోల్ ఫ్రీ నంబర్ 18001801551కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. మీ భూమి ఖాతా నంబర్, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వంటి వివరాలు తెలియజేయడం ద్వారా మీకు రావాల్సిన నిధులు ఎందుకోసం ఆగాయి, స్టేటస్ ఏంటి అనే వివరాలను అధికారులు తెలియజేస్తారు.

అయితే, పీఎం కిసాన్ సాయం రాకపోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. మీరు ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేసినా, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నా మీకు పీఎం కిసాన్ సాయం ఆపేస్తారు. అనర్హులను ప్రతి ఏటా తొలగిస్తూ వస్తోంది కేంద్రం. అలాగే కొత్తగా భూమి పాస్‌బుక్ తీసుకున్న రైతులను చేర్చుతోంది. మీరు పీఎం కిసాన్ వెబ్‌సైట్లోకి వెళ్లి లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందో లేదో ముందుగా తెలుసుకోవాలి. అందులో ఉండి కూడా మీకు నిధులు రాకపోతే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. సమస్యను పరిష్కరించి నిధులు జమ చేస్తారు. అలాగే మీ స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సైతం కలిసి వివరాలు తెలుసుకోవచ్చు.

# ప్రస్తుత భారతదేశం లో నిజమైన హిందువుల కోసం వెతుకులాట మొదలయ్యింది.

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6**

అసలు హిందువులు అంటే ఎవరు...

1.సర్టిఫికెట్ లో హిందువు పేరు ఉన్నంత మాత్రాన హిందువు అవుతాడా

2.అయ్యప్ప మాల ఆంజనేయ భవాని శివ మాల వేసుకుంటే హిందువు అవుతాడా

3. గుడికి ప్రమాదం వచ్చింది అని తెలిసి కూడా ముందు కు అడుగు కూడా వేయని పిరికి వాడు హిందువు అవుతాడా.

4. సమాజం లో జరిగే కళ్ల ముందు కనిపిస్తున్న, వినిపిస్తున్నాయి కాని నోరు మెదపలేని వాడు హిందువు అవుతాడా

5. హిందుత్వం కన్నా కులమే ముఖ్యం అనుకునే వాడు హిందువు అవుతాడా

6. హిందుత్వం అంటేనే ఒక వినకూడని పదం ల ఫీల్ అవుతా ఉంటాడు అటువంటి వాడు హిందువు అవుతాడా

7. అన్ని మతాలు సమానమే అనే వాడు హిందువు అవుతాడా

8. హిందుత్వం పట్ల గాని, హిందువుల పండగల కోసం ముష్టి వాడుల పర్మిషన్ కోసం ఎదురు చూస్తున్నాడు అతను హిందువు అవుతాడా

అసలు హిందువు అనే వాడు ఒక నిర్దిష్ట మైన ప్రణాళిక ఉంటుంది.. ఎవడికి ఏమి అయితే నాకు ఏంటి అనుకుంటే.. రేపటి రోజున నీకు ఏది అయినా జరిగినప్పుడు కూడా ఇదే సమాధానం ఎదురవుతుంది.. డబ్బులు మీద మమకారం ఉ ఒడొచ్చు కాని ఆ డబ్బుని కాపాడుకోవడం కూడా తెలియాలి కదా.. ఎంత కష్ట పడి ఎన్ని కోట్ల రూపాయలు సంపాదిస్తే ఏమి లాభం... నీ సొమ్ముని కాజేయడానికి మరకలు ఎప్పుడు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.. ఏదో మొక్కుబడి గా గుడికి వెళ్ళామా, వచ్చామా అనుకుంటే ఎలా.. నిద్రపోయింది



చాలు ఇక నైనా నిద్ర లేచి నీ చుట్టూ సమాజం లో ఏమి జరుగుతుంది కాస్త అయినా తెలుసుకో.. నిజమైన హిందువుగా ఛత్రపతి శివాజీ మహారాజ్ రాణా ప్రతాప్ వారసుడిగా ఉ ఒడు.. నీకు మరియు నీ తరువాత తరాల వారికి ఎంతో కొంత మంచి చేసిన వాడిగా చరిత్ర లో నిలిచి ఉంటావు. నేను భారతదేశం లో పుట్టడం నేను గర్వం గా ఫీల్ అవుతున్నాను.. ఎప్పటికి కూడా కాషాయపు జండా ని వదిలే ప్రసక్తే లేదు.. నాతో కలిసి నడిచే వాళ్ళు ఉంటే వారికి కూడా కాషాయపు జండా ని పట్టుకొని ముందుకు నడవమని చెబుతాన

# వివిధ దేశాల వారీగా 45 కిలోల యూరియా బ్యాగ్ ధరలు చూడండి.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

అమెరికా 3000/-
చైనా 1700/-
పాకిస్తాన్ 1500/-
బాంగ్లాదేశ్ 900/-
భారత్ 266/-

అంతర్జాతీయ మార్కెట్ ధరతో పోలిస్తే భారతదేశంలోని రైతులకు యూరియాను చాలా తక్కువ ధరకే లభిస్తుంది.అయినా సరే మోడీ బీజేపీ ప్రభుత్వాన్ని తిట్టే వాళ్ళకు మాత్రం బుద్ధి రాదు...

# కంటతడి పెట్టిస్తున్న వీడియో. భర్త అనుమానిస్తున్నాడని సెల్ఫీ వీడియో తీసి ఉరి వేసుకుని భార్య ఆత్మహత్య



కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 6 కరీంనగర్ శంకరపట్నం మండలం తాడికల్లో భర్త అనుమానిస్తున్నాడని.. టార్చర్ భరించలేక పోతున్నానని సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్న భార్య తేజ్ నాకెవరితో సంబంధం లేదు. నేను ఎవరితోనూ మాట్లాడ్లేదు. అందరి మీద ఒట్టేసి చెప్తున్నా నన్ను నమ్ము. కావాలంటే నా ఫోన్ చెక్ చెయ్, నిజం తెలుస్తుంది.. బాబును మంచిగా చూసుకో, నువ్వూ సంతోషంగా ఉండు. నీ టార్చర్ భరించలేకపోతున్నానంటూ సెల్ఫీ వీడియో రికార్డ్ చేసి ఆత్మహత్య చేసుకున్న శ్రావ్య సిరిసిల్ల జిల్లా బోయినపల్లికి చెందిన తేజ్ అనే యువకుడిని 2020లో శ్రావ్య ప్రేమవివాహం చేసుకోగా.. 2ఏళ్ల క్రితం ఉపాధికై దుబాయ్ వెళ్లిన భర్త అప్పటినుండి ఏదో కారణంతో భార్యను అనుమానిస్తూ వేధించడంతో, ఇద్దరి మధ్య గొడవ జరిగి.. మనస్తాపానికి గురై తాడికల్లోని తల్లి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న శ్రావ్య

# ప్రేమ విఫలమై మరియు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టాలని కోరిక నెరవేరకపోవడంతో యువకుడి బలవన్ మరణం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 6

జీవితంలో అనుకున్నది ఏదీ జరగట్లేదని మనస్థాపంతో బలవత్ మరణానికి పాల్పడిన వేణు... గత రాత్రి హెచ్ఎంటి శాతవాహన నగర్ లో గల పార్కు నందు ట్రాన్స్ఫార్మ్ ముట్టుకొని బలవన్మరణానికి పాల్పడిన గుద్దేటి వేణు కూకట్పల్లిలో ఓ ప్రైవేట్ ఏజెన్సీలో కలెక్షన్ ఏజెంట్గా గత నాలుగు నెలలుగా పని చేస్తున్న వేణు వేణు స్వస్థలం ఆంధ్రప్రదేశ్ కు చెందిన మాచర్ల గా గుర్తింపు తన స్నేహితులకి సమాచారం ఇచ్చి బలవన్ మరణానికి పాల్పడ్డ వేణు( 27) వేణు స్నేహితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రధమ చికిత్స కొరకు స్థానిక రాందేవ్ హాస్పిటల్ కి తరలింపు అప్పటికే మరణించినట్లు తెలిపిన వైద్యులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్పల్లి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలింపు.


# తెలంగాణ కొత్త సీఎస్ రేసులో జయేష్ రంజన్ ఐఏఎస్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

ప్రస్తుత తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం మరో 3 నెలలు పొడిగింపు ఈనెల 3న రామకృష్ణా రావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన పదవీ కాలాన్ని 3 నెలలు పొడిగించాలని నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి ఈమేరకు కేంద్రానికి లేఖ రాసిన తెలంగాణ ప్రభుత్వం.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం షాక్ మేక మృతి



మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 6 మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామ సమీపంలోని వజ్జని వర్రె వద్ద. నూతన బ్రిడ్జి సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫర్ కిందికి ఉండడం వల్ల గ్రామానికి చెందిన గట్టి భద్రక్క మేకలను కాస్తుండగా ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ వైర్లు తలిగి మేక అక్కడికక్కడే మృతి చెందింది. భద్రమ్మ మేకను ఏమైందోనని ముట్టుకపోయే వరకే షాట్ కొట్టడంతో కింద పడిపోయింది ఈ విషయం విద్యుత్ అధికారులకు చెప్పిన స్పందించడం లేదని మరి ఎవరికైనా ప్రమాదం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ట్రాన్స్ఫార్ల చుట్టూ ఎక్కడ భద్రత లేకుండా ఉన్నాయి.... అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ల చుట్టూ భద్రత ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య కోల్డ్ వార్ !



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య కోల్డ్ వార్ రోడ్డున పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇంత కాలం అన్న రాజకీయ వ్యూహంలో భాగంగానే తమ్ముడు అడుగులు వేస్తూంటాడని అందరూ అనుకుంటూ వచ్చారు. కానీ మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి చేస్తున్న రాజకీయంపై వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు చూసిన తర్వాత ఇద్దరి మధ్య గ్యాప్ నిజమేనని రాజకీయవర్గాలూ ఓ అంచనాకు వస్తున్నాయి.

రాజకీయాల్లో పదవులు రావాలంటే.. పార్టీ కోసం కష్టపడటం, విధేయత చూపడంతో పాటు సామాజిక సమీకరణాలు కలసి రావాలి. రాజగోపాల్ రెడ్డి పార్టీ కోసం కష్టపడ్డానని..తాను సీనియర్‌నని చెబుతున్నారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీ పీక పితకడానికి బీజేపీలో చేరి ఉపఎన్నిక తెచ్చారన్నది అసలు నిజం. ఈ విషయం పక్కన పెడితే సామాజిక సమీకరణాలు ఆయనకు ఏ మాత్రం కలసి రావడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు రెడ్డి మంత్రులు ఉన్నారు. మరో మంత్రి అదీ.. రెడ్డి వర్గం.. మరో మంత్రి సోదరుడికి అవకాశం కల్పించడం అసాధ్యం. ఈ విషయం తెలిసి కూడా రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం పట్టుబడుతున్నారు.

రాజగోపాల్ రెడ్డికి రావాల్సిన పదవి తాను తీసుకున్నానని వెంకటరెడ్డి ఫీలవుతున్నట్లుగా ప్రెస్మీట్లో మాట్లాడారు. తనకు పదవి హైకమాండ్ ఇచ్చిందని తాను అడగలేదన్నారు. రాజగోపాల్ రెడ్డికి హైకమాండ్ హామీ ఇచ్చిందేమో తనకు తెలియదని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేతుల్లో మంత్రి పదవి ఉండదని.. పదవి ఇప్పించే స్థాయిలో కూడా తాను లేనని చెప్పుకొచ్చారు. హైకమాండ్ చేతుల్లోనే ఉంటుందని .. ఎందుకీ రచ్చ అని సోదరుడికి పరోక్షంగా సందేశం ఇచ్చారు. అయితే రాజగోపాల్ రెడ్డి మాత్రం తన సోదరుడ్ని మంత్రి పదవి నుంచి పీకేసి అయినా సరే తనకు పదవి ఇవ్వాలని కోరుకుంటున్నట్లుగా రాజకీయం చేస్తున్నారు.

రాజగోపాల్ రెడ్డి బెదిరింపులకు భయపడి తనను పక్కన పెట్టి ఆయనకు చోటు ఇస్తారేమోనని వెంకటరెడ్డి జాగ్రత్త పడుతున్నారు. రేవంత్ రెడ్డి కోసం పూజలు చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా మాట్లాడుతున్నారు. రేవంత్ కూడా కోమటిరెడ్డికి మద్దతుగా ఉంటున్నారు.

# సీఎంపై రాజగోపాల్ రెడ్డి విమర్శలుస్పందించిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ జి ఎన్ ఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 6

సీఎం రేవంత్ రెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే.. తాజాగా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి విమర్శించడంపై ఉన్న కారణం ఏంటో తెలుసుంటామని మల్లు రవి తెలిపారు. రేపు రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి వివరాలు తీసుకుంటామని చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో మాట్లాడిన తర్వాత ఏం చేయాలనే దానిపై నిర్ణయం ఉటుందని స్పష్టం చేశారు. అన్ని విషయాలపై రాజగోపాల్ రెడ్డి నుంచి త్వరలోనే వివరణ తీసుకుంటామని పేర్కొన్నారు. రెండు రోజులగా బీసీ ధర్నా ఏర్పాట్లలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఎవరు పట్టించుకోకపోయినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని మల్లు రవి తేల్చి చెప్పారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీలో జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదన్నారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు..

# గద్దర్ స్ఫూర్తిని యువతరం కొనసాగించాలి

## ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్
## ఘనంగా గద్దర్ రెండవ వర్ధంతి సభ
## పాల్గొన్న ప్రముఖులు, మేధావులు, కవులు, కళాకారులు
## త్వరలో వరంగల్ నగరంలో గద్దర్ విగ్రహ ఏర్పాటు
## మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు





హనుమకొండ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 6:

ప్రజాయుద్ధనౌక గద్దర్ స్ఫూర్తిని ఈ తరం కొనసాగించాలని ప్రముఖ అంతర్జాతీయ రచయిత ప్రొఫెసర్ కంచ ఐలయ్య షెఫర్డ్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్లో గద్దర్ గళం ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన గద్దర్ వర్ధంతి సభలో ప్రొ. కంచ ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ సాంస్కృతిక చరిత్రలో చెరగని స్థానం గద్దర్ ది అని, ఆయన జీవించి ఉన్నంత కాలం ప్రజల కోసమే పాటుపడ్డాడని, పాటలతో ప్రజలని చైతన్యం చేశాడని, ముఖ్యంగా గద్దర్ స్ఫూర్తిని భావితరాలు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన తొలి రోజుల్లో బుల్లెట్ ను నమ్ముకున్నప్పటికీ, ఆ తరువాత అంబేద్కర్ మార్గంలోకి వచ్చి బ్యాలెట్ ని మాత్రమే నమ్మాడని, భారత రాజ్యాంగం ప్రవచించిన విలువలతో ఆయన జీవించాడని, ఆయన స్ఫూర్తిని, మార్పును ఈ తరం అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. శ్రమ, చాకిరి నుండి పాటలు పుడతాయని, ఉత్పత్తి కులాల నుండి మాత్రమే సంపద పుడుతుందని, ఏ సంపద సృష్టించని పూజారి వర్గం కేవలం ఇతరుల మీద ఆధారపడి మాత్రమే జీవిస్తున్నదని, బహుజనుల శ్రమ నుండి సంపద, పాటలు పుట్టాయని అవే గద్దర్ కు స్ఫూర్తిని అందించాయని అన్నారు. ఈ మౌలిక సూత్రాన్ని అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే గద్దర్ మనకు అర్థమవుతాడని ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మరొక అతిథి సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఈ దేశంలో చదువుకున్న వాళ్లే ప్రజలని మోసం చేశారు కానీ చదువురాని నిరక్షరాస్యులే ఏ మోసం తెలియని వారని, అలాంటి కష్ట జీవులనే గద్దర్ నమ్మాడని, అదే విషయాన్ని పాటలు కట్టి పాడాడని, తెలంగాణ విముక్తి కోసం పాటుపడిన గద్దర్ కృషి మరువలేనిదని అన్నారు. ఆయన శరీరంలో ఆరు బుల్లెట్లు దిగినప్పటికీ శరీరంలో ఒక బుల్లెట్ పెట్టుకొని కూడా ఆయన చావుకు వెరవకుండా చివరి వరకు ఆయన ఉద్యమాన్ని కొనసాగించి, ప్రజల పక్షాన తన పాటని కొనసాగించిన గొప్ప దీరుడని అన్నారు. ఆయన స్ఫూర్తిని ఇవాళ ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత దేశ పాలకుల మీద ఉందని గుర్తు చేశారు. ఈ వర్ధంతి సభకు గౌరవ అతిథిగా విచ్చేసిన గద్దర్ గళం ఫౌండర్ చైర్మన్ కొల్లూరి సత్తయ్య మాట్లాడుతూ గద్దర్ పోషించిన పాత్ర మరువలేనిదని, ఆయన స్ఫూర్తిని శాశ్వతం చేసేందుకు గద్దర్ గళం శాయశక్తుల కృషి చేస్తున్నదని అందులో భాగంగా తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో గద్దర్ విగ్రహాలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. చారిత్రక జిల్లా అయిన వరంగల్లో గద్దర్ విగ్రహం ఏర్పాటుకి గద్దర్ గళం కృషి చేస్తున్నదని, గద్దర్ పేరుమీద ప్రభుత్వం ప్రతి జిల్లాలో గద్దర్ కళాక్షేత్రాలు ఏర్పాటు చేయాలని, గద్దర్ కల్చరల్.యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, గద్దర్ పేరుని మెదక్ జిల్లాకు పెట్టాలని, గద్దర్ స్మృతి వనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వరంగల్లో గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ మాట్లాడుతూ గద్దర్ స్ఫూర్తితో బి.సి ల చైతన్యం కోసం పోరాటం చేస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో, మహాజన సమాజం, టిమాస్, బిఎల్ఎఫ్ లో గద్దర్ తో పాటు పనిచేశానని, గద్దర్ అన్న ఇచ్చిన పల్లె పల్లెకు పాట పార్లమెంటుకు బాట స్ఫూర్తితో 75 ఏండ్లుగా చట్టసభల్లో వాటా లేని బి.సి సమాజాన్ని చైతన్యం చేస్తున్నట్లు చెప్పారు. గద్దర్ అన్న చివరిగా ఇచ్చిన పిలుపు బానిసలారా లెండిరా ఈ బానిస బతుకులు వద్దురా అనే నినాదంతో బి.సి లను చైతన్యం చేస్తున్నానని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించిన నాడే గద్దర్ కు నిజమైన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ కుమార్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బిఎస్ఎఫ్ కాడపాక రాజేందర్, రామంచ శ్రీను, ప్రొఫెసర్ వీరస్వామి, ఆస్నాల శ్రీనివాస్, నున్న అప్పారావు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, బండి మొగిలి, ప్రభంజన్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు యాదవరెడ్డి, ఇమాన్యుయల్, టి.ఎన్.స్వామి, తాడిశెట్టి క్రాంతికుమార్, మన్నే బాబురావు, రామంచ భరత్, తాళ్ల సునీల్, సింగారపు అరుణ, బుంగ జ్యోతి, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో మరో సంక్షోభం గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పనున్న 10 మంది మాజీ ఎమ్మెల్యేలు

## కాషాయకండువా కప్పుకొనే ఏర్పాట్లు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 6

నిన్న గువ్వల, అబ్రహం రాజీనామా
జాయినింగ్స్ లో బీజేపీ వంతు స్టార్ట్
ఈ నెల 9న నలుగురు కమలం పార్టీలోకి?
చేరేవారిలో ఆపరేషన్ ఫాంహౌస్ ఎమ్మెల్యేలు?
గులాబీ పార్టీని షేక్ చేస్తున్న కాళేశ్వరం, గొర్రెల స్కామ్, ఫార్ములా ఈ రేసింగ్
దార్లు వెతుక్కుంటున్న మరికొందరు

హైదరాబాద్ కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్?కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది.

అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం.




అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్?తో మంతనాలు సాగించినట్టు టాక్. తమంతట తాము బీఎల్ సంతోష్ పేరు చెప్పలేదని, అంతా కేసీఆర్ చెప్పినట్టుగానే చేశామని వారు బీఎల్ సంతోష్?కు వివరణ ఇచ్చినట్టు సమాచారం. రెండో దఫా జాయినింగ్స్?లో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

కేటీఆర్ ఢిల్లీ టూర్?పై ఆసక్తి

ఈ తరుణంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ వెళ్లడం హాట్ టాపిక్?గా మారింది. కేంద్ర ఎన్నికల సంఘం సమావేశానికి బయల్దేరి వెళ్లినట్టు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. కానీ ఇటీవలే ఏపీకి చెందిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ బీజేపీలో బీఆర్ఎస్?ను విలీనం చేస్తారంటూ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఖండించలేదు. నిన్న ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. వాళ్లు బీజేపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారనే టాక్ విస్తృతంగా వచ్చేసింది. ఈ తరుణంలో ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ ఎవరిని కలువబోతున్నారనేది హాట్ టాపిక్?గా మారింది.

# తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఆగస్టు 6 చాలా మంది బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ నేతలు కూడా మా పార్టీవైపు చూస్తున్నారు ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్ మొత్తం కేసీఆర్ డైరెక్షన్ లో జరిగిన స్క్రిప్ట్ డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు బీజేపీ చీఫ్ రాంచందర్ రావు.

